Sri Ramakrishna Seva Samithi
Vijayalakshmipuram, Bapatla - 522101
Ph: 08643295292
www.unworldliness.org

# 37th Annual Vivekananda Cultural Competitions (School Level)

# INVITATION

Education is not simply remembering what you read or listen and reproduce the same. The ability to analyze, question and describe in one's own way is. It is what Swami Vivekananda taught. These competitions are organized to give the children a feel of practicing those skills. Further, it is imperative to study Swami Vivekananda, who is a role model for the modern youth.

We heartily welcome the school level children of Bapatla and surrounding areas for the 37th Annual Vivekananda Cultural Competitions to be conducted from 8 Sep, 2024 to 16 Sep, 2024 in the Samithi Campus. The winners would be given certificates and other prizes in a special programme to be conducted on 29 Sep, 2023.

Yours in service of Sri Ramakrishna,
Amirapu Natarajan,
Secretary.

# శ్రీరామకృష్ణ సేవా సమితి,

విజయలక్ష్మీపురం,

బాపట్ల 08643295292

www.unworldliness.org


## 37వ వార్షిక వివేకానంద సాంస్కృతిక పోటీలు

## (పాఠశాల స్థాయి)

# ఆహ్వానము

కేవలం చెప్పినది విని, చదివినది గుర్తుపెట్టుకుని, దానినే తిరిగి అప్పజెపితే అది చదువు కాదు. పరిశీలించే శక్తి, ప్రశ్నించే శక్తి, తెలుసుకున్న దాన్ని సొంత మాటలలో వివరించే శక్తి కావాలి. అదే నిజమైన విద్యాభ్యాసమని వివేకానంద స్వామి చెప్పారు. విద్యార్థులు దీనిని సాధన చెయ్యడం కోసమే ఈ పోటీలను ఏర్పాటు చేశాము. అంతే కాక, నేటి యువతరానికి ఆదర్శ పురుషుడైన వివేకానంద స్వామి సందేశాన్ని చదవడం, నేర్చుకోవడం ఎంతైనా అవసరం.

ఈ లక్ష్యంతో మాచేత నిర్వహించబడుతున్న 37వ వార్షిక అంతర పాఠశాలల సాంస్కృతిక, వైజ్ఞానిక పోటీలకు బాపట్ల మరియు పరిసర మండల ప్రాంత విద్యార్థినీ విద్యార్థులందరికీ ఇదే మా ఆహ్వానము. తగిన ధ్రువపత్రం గల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులెవరయినా నేరుగా పాల్గొనవచ్చు. ఈ పోటీలు 8-09-2024 నుంచి 16-09-2024 వరకూ మన సమితి ఆవరణలో జరుగుతాయి. ఈ పోటీలలో గెలిచిన విద్యార్థులకు 29-09-2024న జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సర్టిఫికెట్టుతోపాటు ఇతర బహుమతులు కూడా ఇవ్వబడతాయి.

ఇట్లు

పరమేశ్వర చరణ సేవలో,

అమిరపు నటరాజన్, కార్యదర్శి

# Method of Registration

Registration cards may be obtained 30 minutes before the start of any competition. Last minute admission will depend on the convenience of the organizers. For each competition, per head, Rs.5/- is the fee.

పోటీలకు రిజిస్ట్రేషన్ కార్డులను పోటీకి 30 ని|| ముందు రుసుము చెల్లించి పొందవచ్చు. చివరి నిముషంలో నమోదు చేసుకోవడం నిర్వాహకుల సౌలభ్యాన్ని బట్టి ఉంటుంది. ప్రతి పోటీకి, అభ్యర్థికి ప్రవేశ రుసుము రూ.5/- మాత్రమే.

All the students from Municipal, Government Schools or Ashrama Pathasalas, with appropriate identification, would be allowed to compete free of charge.

తగిన ధ్రువపత్రం ఉన్న మునిసిపల్, ప్రభుత్వ, ఆశ్రమ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు అన్ని పోటీలలోనూ ప్రవేశం ఉచితం.

# 37TH VIVEKANANDA CULTURAL COMPETITIONS
## PROGRAMME OF COMPETITIONS పోటీల కార్యక్రమ వివరాలు

## 08.09.2024 Sunday

1. Impromptu Essay Writing (English or Telugu): 9-10am (Classes 8, 9, 10) Topic is given just before the competition.
ఆశువుగా వ్యాస రచన (తెలుగు లేదా ఇంగ్లీషు) : అంశం పోటీకి ముందు ప్రకటించబడుతుంది. దాని మీద అప్పటికప్పుడు వ్యాసం వ్రాయాలి.

2. Cursive Writing English: 9-10 am (Classes 6 & 7) Topic: The given text should be written in cursive hand-writing on the given ruled paper.

3. Essay Writing - English: 10-11pm (Classes 6 to 10) “What is Freedom?”

4. తెలుగులో వ్యాసరచన (Essay Writing in Telugu): 11-12 pm (6 - 10 తరగతులకు) అంశం - “స్వాతంత్ర్యం అంటే ఏమిటి?”

Rules For Essay-Writing: Each event is 45 min in duration. Original, creative ideas and good handwriting would score better. Bring pad and pen. Paper would be provided.
వ్యాసరచన పోటీలకు నియమాలు: పోటీకి సమయం 45 నిమిషాలు, వ్యాసరచన పోటీలలో విద్యార్థులు వ్యాసాలను తమ సొంతగా, సృజనాత్మకంగా వ్రాయడానికి ప్రయత్నించాలి. దస్తూరీ చక్కగా ఉండాలి. పెన్ను, అట్ట తెచ్చుకోవాలి. వ్రాసేందుకు కాగితాలు ఇవ్వబడతాయి.

5. తెలుగులో ఉక్తలేఖనము (Telugu Dictation) : 2-3 pm (4, 5 తరగతులకు), 3-4 pm (6, 7 తరగతులకు). ఈ పోటీలో ప్రతి తరగతి ప్రత్యేకమైన స్థాయిగా పరిగణించబడుతుంది.

6. Test of Spellings in English: 4-5 pm (Classes 6, 7); 5-6 pm (Classes 8, 9, 10) In this competition each class would be considered a separate level. The spelling tests would be based on The Oxford Advanced Learners' Dictionary.

## 09.09.2024 Monday

**1.Recitation of Slokas సంస్కృత శ్లోక పఠన పోటీ**
**Level I: 9.30-10am LKG, UKG & I std:** భగవద్గీత 3వ అధ్యాయంలో 10,11,12,13,14 శ్లోకాలు. (పుష్పాంజలి 149) Slokas 10 to 14 of Bhagavad Gita Chapter 3.

**Level II: 10-11am 2 -4 Classes:** భగవద్గీత 3వ అధ్యాయంలో 10 -18 శ్లోకాలు(పుష్పాంజలి149)Slokas 10 to18 of Bhagavad Gita Chapter 3.

**Level III: 11 – 12pm 5 -7 Classes:** : "నీతిశ్లోకములు" పుష్పాంజలి 133వ పేజీలో నుంచి "ఉత్తమం స్వార్జితం, ఉత్తమే క్షణకోపస్యాత్, కృషితో నాస్తి, గీతే వాద్యే, నరస్యాభరణం, కాకః కృష్ణః" అనే 6 శ్లోకాలు చెప్పాలి. (శ్లోకాలు మాత్రమే)

**Level IV: 11-12.30pm 8 - 10 Classes:** : "నీతిశ్లోకములు" పుష్పాంజలి 134వ పేజీలో నుంచి "చితా చింతా.., ఉత్సాహః.., సర్వం పరవశం.., పుస్తకేషు.., దరిద్రాయ.., స్వగృహే.., కర్తవ్యమేవ.., శరది న వర్షతి.., ఉద్యమేన హి.." అనే 9 శ్లోకాలు చెప్పాలి. (శ్లోకాలు మాత్రమే)
Level III, Level IV లలో న్యాయనిర్ణేతలు అడిగిన విధంగా శ్లోకాలు చెప్పాలి.

2. తెలుగు పద్యాల వ్రాత పోటీ: 2-3 pm వరకు: (5,6,7 విద్యార్థులకు) అంశం: పుష్పాంజలి పుస్తకంలో 115వ పేజీలోని దాశరథీ శతకంలోని "పరమదయానిధే.., రామహరే.., చిక్కని పాలపై.., జుట్టెద మీ కథామృతము.." అనే 4 పద్యాలు పదభంగం లేకుండా వ్రాయాలి.

3. తెలుగులో ధారణాశక్తి పోటీ: (తెలుగులో మాత్రమే) 2 - 4 pm (8, 9, 10 తరగతులకు). నిబంధనలు - తెలుగులో ఒకటి లేదా ఎక్కువ కథలు వినిపించబడతాయి. ముందు వాటిని విని, తర్వాత 45 నిమిషాలలో వ్యాసంగా వ్రాయాలి.

## 11.09.2024 Wednesday

**1. On the Spot Model Making:**
**విజ్ఞానశాస్త్ర నమూనా: (classes 6 to 10) 2.30-4 pm**

**A still or working model which explains a concept of general science. విజ్ఞానశాస్త్రాన్ని వివరించే ఏదైనా నమూనా Still or working model.**

**Rules: 1. No fee for this competition. 2. Students must be able to explain their model. 3. No model painted on a chart would be considered. 4. All the items required should be brought by the student. 5. Only one student competitor is allowed at the model.**

**నిబంధనలు: 1. ఈ పోటీకి ప్రవేశ రుసుము లేదు. 2. విద్యార్థులు తమ మోడలును తగు విజ్ఞానశాస్త్ర సూత్రం లేక సిద్ధాంతం ఆధారంగా వివరించాలి. 3. చార్ట్ మీద చిత్రించిన నమూనాలు అనుమతించబడవు - 3D నమూనాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. 4. మోడల్ తయారీకి అవసరమయ్యే సామగ్రి విద్యార్థులదే. 5. మోడల్ తయారీ పోటీ ఒక విద్యార్థికి మాత్రమే పరిమితం చేయబడింది.**

## 12.09.2024 Thursday

**PAINTING, DRAWING, SCULPTING (Classes 5 to 10)**

1. చిత్రలేఖనం: Painting : 10 to 11.30 am. 5-7 classes Topic: "నదులు-పర్వతాలు": "Rivers and Mountains"; 8-10 classes "నాకు నచ్చిన జంతువు" "An animal of my choice"

Rules: 1. An A3 sized sheet may be used for painting. All items needed shall be brought by the student. 3. Students may draw the outline beforehand. 4. Only water colours should be used for painting. Sketch pens, scales, colour pencils and crayons should not be used. నిబంధనలు: 1. చిత్రలేఖనానికి సుమారు A3 సైజుగల డ్రాయింగ్ షీటును వాడవచ్చు. 2. అవసరమైన సామగ్రిని విద్యార్థులే తెచ్చుకోవాలి. 3 . పెయింటింగ్ యొక్క ఔట్-లైన్ ముందుగానే గీసి తెచ్చుకోవచ్చును. 4. స్కెచ్ పెన్లు, స్కేళ్ళు, కలర్ పెన్సిళ్ళు, క్రేయాన్స్ వాడకూడదు. వాటర్ కలర్స్ మాత్రమే వాడాలి.

2. పెన్సిల్తో చిత్రలేఖనం: Spot pencil drawing: 11.30-12.30 am. Topic: A picture would be shown which must be drawn on the paper given. Students should bring pencil, eraser, pad etc. అంశం: చూపబడిన చిత్రాన్ని ఇవ్వబడిన కాగితం మీద పెన్సిలుతో చిత్రించాలి. పెన్సిలు, ఇరేజర్, అట్ట తెచ్చుకోవాలి.

3. ముగ్గు : Kolam: 2pm - 3pm. Topic: The kolam that is displayed should be reproduced on the given paper. Students should bring a pencil, eraser, pad etc. అంశం: చూపబడిన మెలికల ముగ్గు చిత్రాన్ని ఇవ్వబడిన కాగితం మీద పెన్సిలుతో గీయాలి. పెన్సిలు, ఇరేజర్, అట్ట తెచ్చుకోవాలి.

4. మండల వర్ణీకరణ Colouring a Mandala 3-4 pm The given 'Mandala' should be coloured. ఇచ్చిన 'మండల' చిత్రానికి రంగులు వేయాలి.

5. టాయ్ క్లేతో బొమ్మ తయారీ Toy clay modelling 4-5 pm Topic: "Vinayaka" అంశం: "వినాయక". The students should bring the clay and may take away the image after judgement. అవసరమైన క్లే ను విద్యార్థులే తెచ్చుకోవాలి. న్యాయనిర్ణయం తరువాత బొమ్మను తీసుకుపోవచ్చు.

# 13.09.2024 (Friday)

## 1. జనరల్ క్విజ్ స్క్రీనింగ్ టెస్ట్: General Quiz:

**Screening Test: Both English and Telugu:**

**Level I: 5,6,7 classes (4-5pm); Level II: 8,9,10 classes (5-6 pm). Each team should consist of 3 members. An Identity Card is a must! A preliminary written test is conducted for screening the teams. Qualified teams would be promoted to the Final. Any number of teams can attend from a school. Fee Rs.15/team.**

టీముకు (జట్టుకు) ముగ్గురు సభ్యులు ఉండాలి. గుర్తింపు కార్డు తప్పనిసరి. 5,6,7 తరగతులు ఒక స్థాయి; 8,9,10 తరగతులు ఒక స్థాయిగా క్విజ్ జరుగుతుంది. ఈ పోటీలో ముందుగా వ్రాతపరీక్ష (screening test) జరుగుతుంది. వ్రాత పరీక్షలో ఎన్నికైన టీములు 17, 18 తేదీలలో జరిగే ఫైనల్ క్విజ్ లో ప్రవేశిస్తారు. ఫీజు టీముకు రు. 15/-

# 14.09.2024 Second Saturday

**1.గ్రూప్ డిస్కషన్ Group Discussion:**

**8th class (9-10 am); 9th class (10-11 am); 10th class (11 am-12 pm)**

**Topic: "Cell Phone - boon or bane?"**

**అంశం: "సెల్ ఫోన్ - వరమా, శాపమా?"**

**Rules: Students should discuss the given topic, either in English or Telugu. The aim of the competition and method would be detailed in the beginning of the competition. The expression and the ability to discuss, accept, accommodate and absorb ideas from others would be tested.** ఇచ్చిన అంశాన్ని విద్యార్థులు చర్చించాలి. తెలుగులో లేదా ఆంగ్లంలో మాట్లాడవచ్చును. చర్చ ఎలా జరపాలో పోటీ ప్రారంభంలో వివరించబడుతుంది. ఈ పోటీలో విద్యార్థులకు ఇచ్చిన అంశాన్ని గురించి తమకు తెలిసినది బాగా వివరించగలిగే శక్తితో పాటు, ఇతరులతో ఎలా చర్చిస్తున్నారో, ఇతరుల చెప్పే విషయాలను ఎంత బాగా తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారో, చర్చ సమయంలో ఎలా ప్రవర్తిస్తున్నారో, పరీక్షిస్తారు.

**2. ఒక కథ చెపుతా విను!**

(తెలుగులో మాత్రమే) **3 to 4.30pm (6, 7, 8, 9 classes)** పుష్పాంజలి పుస్తకంలోని బాలల కథలు అనే అధ్యాయంలో నుంచి మీకు నచ్చిన కథను చెప్పాలి.
కేవలం పుస్తకంలో ఉన్నది చెప్పకుండా, దానికి మీ సృజనాత్మకతను జోడించి, మీ మాటలలో చెప్పాలి. 3 నిమిషాలు సమయం.

# 15.09.2024 Sunday

**Music: For classes 5 to 10**

1. శాస్త్రీయసంగీతం : **Carnatic Classical Music: 9-10am. The competitor should sing a Swarajathi or Varnam.** వర్ణము లేదా స్వరజతి పాడవలెను.
2. లలితభక్తి గీతాలు : **Light Devotional Music: 9.30-10.30am Only devotional songs of light music should be sung.** భక్తిభావం కలిగిన లలిత గీతాలు మాత్రమే పాడవలెను.
3. 'పుష్పాంజలి'లోని వివేకానంద సందేశగీతం: సోలో లేక బృందగానం **10-11 am.** పుష్పాంజలి పేజీ 102-105. మీకు నచ్చిన పాట పాడవచ్చు. ఇక్కడ ఇచ్చిన యూట్యూబ్ లింకులో ఆ పాటలను వినవచ్చు.
4. బృందభజన : **Group Bhajan: 11-11.30am.**
5. దేశభక్తిగీతాలు: **Patriotic song solo: 11.30 am-12.30pm**
6. దేశభక్తిగీతాలు బృందగానం: **Patriotic song Group: 12.30 - 1pm.** సంఖ్య కనిష్ఠం-3, గరిష్ఠం-6. కాలవ్యవధి ఐదు నిమిషాలు.

**Rules: Film songs would not be allowed. Group events may have 3 to 6 members from the same school and class. Time 5 min.**

నిబంధనలు: సంగీతం పోటీలలో సినిమా పాటలు అనుమతించబడవు. బృందం సభ్యుల సంఖ్య కనిష్ఠం-3, గరిష్ఠం - 6. కాలవ్యవధి ఐదు నిమిషాలు. భజనకు కావలసిన సామగ్రి విద్యార్థులే తెచ్చుకోవలెను.

7. తెలుగులో వక్తృత్వము: **4-5pm:** అంశము: "సత్యమేవ జయతే (నానృతం)!"
8. Elocution in English: **4.30-5.30pm: Topic: "Truth alone triumphs, not untruth!"**

## 37TH VIVEKANANDA CULTURAL COMPETITIONS
## PROGRAMME OF COMPETITIONS పోటీల కార్యక్రమ వివరాలు

# 16.09.2024 Monday

**1.జనరల్ క్విజ్ General Quiz Finals: 5,6,7 classes జనరల్ క్విజ్ ఫైనల్స్: 9.30am (Note: Screening test on 13.09.2024, 4-5 pm) Identity Card is a must!**

**2. జనరల్ క్విజ్ General Quiz Finals: 8,9,10 classes జనరల్ క్విజ్ ఫైనల్స్ 3.30pm (Note: Screening test on 13.09.2024, 5-6 pm) Identity Card is a must!**

**Rules for General Quiz: Identity Card is a must! General Knowledge, Current affairs, Culture and Science would be the main topics in the quiz competitions.**

**నిబంధనలు: గుర్తింపు కార్డు తప్పనిసరి. ఈ పోటీలో జి.కె., సంస్కృతి, సైన్స్ విభాగాలలో ప్రశ్నలు ఉంటాయి.**

## మరికొన్ని నియమ నిబంధనలు A few more rules and regulations

**1.అన్ని పోటీలూ ప్రకటించిన సమయానికి ప్రారంభమవుతాయి.**
**All the competitions would start on time.**
**2.అన్ని నిబంధనలూ పూర్తిగా చదివి, అనుసరించండి.**
**Read all rules and follow them.**
**3. పోటీలలో పాల్గొనగోరే వారు తమ పేర్లు నమోదు చేసుకోవడానికి, ప్రతి పోటీకి కనీసం అరగంట ముందు హాజరు కావాలి. చివరి నిముషంలో నమోదు నిర్వాహకుల సౌలభ్యాన్ని బట్టి ఉంటుంది.**
**Candidates must arrive half an hour early for registration. Last minute registration would be at the convenience of the organizers.**

## మరికొన్ని నియమ నిబంధనలు A few more rules and regulations

4.అభ్యర్థులు వేర్వేరు పోటీలలో పాల్గొనేటప్పుడు రిజిస్ట్రేషన్ కార్డులలో తమ పేరు ఒకే విధంగా వ్రాయాలి. రిజిస్ట్రేషన్ కార్డుల మీద పూర్తి పేరు, సరియైన సమాచారము నింపి ఇవ్వాలి. అడిగినప్పుడు తమ స్కూలు గుర్తింపు కార్డును చూపాలి. సరైన వివరాలు ఇవ్వని వారి పోటీ అనుమతించబడదు.

**Candidates should write their names uniformly in all the cards. Should show their identity cards on demand.**

5. ఒకే సమయంలో జరిగే వేరువేరు పోటీలలో పాల్గొనాలనుకునే విద్యార్థులకు అవసరాన్ని బట్టి సమయం కేటాయించబడుతుంది.

**In case of clash of competitions, candidates would be allotted extra time accordingly.**

6. అన్ని పోటీలకూ పుష్పాంజలి పుస్తకం కొత్త ఎడిషను మాత్రమే ఉపయోగించాలి.

7. అన్ని టీము పోటీలలోనూ ఒక పాఠశాల నుంచి ఒకటి లేదా ఎక్కువ టీములు పాల్గొనవచ్చును. ఒక టీములో పాల్గొన్న విద్యార్థి వేరొక టీములో పాల్గొనరాదు.

**In all the team events, a candidate who performs in a team should not participate in other teams.**

8. వివిధ పోటీలకు అవసరమైన సాహిత్యం నామమాత్రపు ధరలకు సమితిలో లభిస్తుంది. పుష్పాంజలి విద్యార్థులకు మాత్రమే తక్కువ ధరకు రూ.30కి లభిస్తుంది.

**Literature that may be useful for the competitions would be available at samithi at nominal cost.**

10. బహుమతి విజేతలు తమ పేర్లు, ఇతర వివరాలను ప్రదర్శనకు ఉంచిన బోర్డులో సరిచూసుకోవాలి. తేడాలు ఉంటే వెంటనే నిర్వాహకులకు తెలియజేయాలి.

**The students should check the results table and should bring any discrepancies to the notice of the organizers.**

**అన్ని విషయాలలోనూ నిర్వాహకులదే తుది నిర్ణయం.**

**The Decision of the organizers is final and binding in all the matters.**

సమితిలో సంప్రదించు వేళలు : సా|| 4 నుంచి 8 వరకు.

# 37th Annual
# Vivekananda Cultural Competitions
# Prize Distribution Ceremony
# (School Level)

The prize distribution will be held at a special ceremony held on 29 Sep, 2024 (Sunday) at 4 pm in Vivekananda Bhavan.

Swamis of the Ramakrishna Order
would grace the occasion,
address the students and give away the prizes.

# 37వ వార్షిక వివేకానంద సాంస్కృతిక పోటీల
# బహుమతుల ప్రదానోత్సవము
# (పాఠశాల స్థాయి)

**29.09.2024** ఆదివారం సాయంత్రం **4.00** గంటలకు
మన సమితి వివేకానంద భవనంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో
బహుమతి ప్రదానం జరుగును.

ఈ కార్యక్రమంలో శ్రీరామకృష్ణ మఠ సాధువులు విచ్చేసి,
విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి,
బహుమతి ప్రదానం చేస్తారు.